వనాల్లో విహరిద్దాం.. ప్రకృతిని ఆస్వాదిద్దాం

- జనాలతో సందడిగా మారనున్న వనాలు
- వన భోజనం..ఆరోగ్యదాయకం
- ఆటపాటలకు నెలవుగా కార్తిక వన భోజనాలు

రాయవరం: పల్లె,పట్నం అనే తేడా లేకుండా కార్తిక మాసంలో వనాలు జనాలతో సందడిగా మారుతున్నాయి. చిన్నా,పెద్దా అందరినీ వనభోజనాలు ఏకం చేస్తున్నాయి. క్లస్టర్‌లోని రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల పరిధిలోని మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం, రామచంద్రపురం, కె.గంగవరం, కాజులూరు మండలాల్లో పలు పర్యాటక స్థలాలు, ఉసిరి చెట్లు సహపంక్తి భోజనాలకు స్వాగతం పలుకుతున్నాయి. సాధారణ దినాల్లో కూడా కార్తిక వన సమారాధనలు నిర్వహిస్తున్నప్పటికీ అధిక శాతం వన సమారాధనలు మాత్రం ఆదివారమే నిర్వహిస్తున్నారు.

విహారంలో విజ్ఞానం

కుటుంబ సమేతంగా వన సమారాధనలకు తరలి వెళ్లిన సమయంలో విద్యార్థులకు వివిధ వృక్షాలు, సముద్ర తీరం, ప్రాముఖ్య ప్రదేశాలు, వాటి చరిత్ర గురించి తెలుసుకునే వీలుంటుంది. వన భోజన ప్రాంతానికి చేరుకున్న చిన్నారులకు ముఖ్యంగా విద్యార్థులకు ఆ ప్రాంతంలో ఉండే వివిధ రకాల చెట్ల పేర్లు, వాటిలోని ఔషధ గుణాలను పెద్ద వారు వివరిస్తారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే నానుడికి ప్రత్యక్ష నిరూపణగా కూడా ఇది నిలుస్తుంది. అన్నంలోని పవిత్రతను, శక్తి సౌఖ్యాలను వన భోజనాలు వివరిస్తాయి. పుణ్యమాసంగా పేర్కొనే కార్తికంలో వన భోజనాలను భగవన్నామ సంకీర్తన చేస్తూ భుజించడం వల్ల ఆత్మానందం చేకూరుతుంది.



వ్యవసాయ క్షేత్రం వద్ద కార్తిక వన భోజనాలు (ఫైల్)



వనవిహారంలో భాగంగా చిన్నారుల ఆటపాటలు

ఆటపాటలకే పెద్ద పీట

వన భోజనాల సమయంలో చిన్నారులు, పెద్దలు అంతా కలసి ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుతున్నారు. చిన్నారులు, పెద్దలు వేర్వేరుగా ఆటపాటల్లో మునిగి తేలుతున్నారు. ముఖ్యంగా మ్యూజికల్ చైర్స్, కళ్లకు గంతలు, ఖోఖో, చెస్, రింగ్ ఆట, క్యారమ్‌బోర్డు, హౌసీ తదితర ఆటలతో పాటు పాటలు పాడుతున్నారు. చిన్నారులు ఆటపాటల వలన వారిలో ఉండే ప్రతిభ బయటకు వచ్చే అవకాశం ఏర్పడుతుంది. గతంలో కేవలం ఆదివారం మాత్రమే వన భోజనాలు ఏర్పాటు చేసుకునే సంస్కృతి ఉండగా, ఇప్పుడు వారంలో ఏదో ఒక రోజు వారి వీలును బట్టి వన భోజనాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఉద్యోగులు, వ్యాపారులు, వివిధ వృత్తులు చేసుకునే వారు, కుటుంబ సభ్యులు ఇలా పలువురు పలు విధాలుగా వన భోజనాలు ఏర్పాటు చేసుకుంటున్నారు.

అన్ని వర్గాలను కలిపే 'సహపంక్తి'..

అందరూ కలిసి ఒక చోట చేరి భోజనం చేయడం ఒక సంప్రదాయమే కాదు, దాని వెనుక అనేక లాభాలు ఉన్నాయని పెద్దలు చెప్పే మాట. పచ్చని చెట్ల కింద కూర్చుని అరటి ఆకుల్లో భోజనం చేస్తే ఔషధ గుణాలు చేకూరతాయి. చెట్ల నుంచి వచ్చే ఔషధాల వల్ల వాతం, పైత్యం వంటి శారీరక రుగ్మతలు నయమవుతాయని పలువురు పేర్కొంటారు. పచ్చని ప్రకృతి వాతావరణంలో ఏర్పాటు చేసే సహపంక్తి భోజనాలు వివిధ వర్గాల ప్రజలు కలిసి భోజనం చేయడం తెలియకుండానే ఐక్యతను పెంపొందిస్తున్నది నిర్వివాదాంశంగా పలువురు పేర్కొంటున్నారు.

క్లస్టర్ పరిధిలో పిక్నిక్ స్పాట్స్ ఇవీ

రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల పరిధిలోని రాయవరం, మండపేట, కపిలేశ్వరపురం, రామచంద్రపురం, కె.గంగవరం, కాజులూరు మండలాల్లో పలు పిక్నిక్ స్పాట్స్ ఉన్నాయి. గోదావరి తీర ప్రాంతంలోని ధనమ్మ మర్రి, కపిలేశ్వరపురం మండలంలోని తాతపూడి నుంచి కోరుమిల్లి గట్టు వరకూ గోదావరి తీర ప్రాంతంలోని పలు ప్రదేశాలు, అలాగే కె.గంగవరంలోని కూళ్ల నుంచి మసకపల్లి వరకూ గోదావరి తీరంలోని పలు ప్రాంతాలు పిక్నిక్ స్పాట్స్‌గా ఉన్నాయి. వీటికి తోడు పుణ్యక్షేత్రాలైన కోటిపల్లి, ద్రాక్షారామ వంటి పలు పుణ్యక్షేత్రాలతో పాటుగా వ్యవసాయ క్షేత్రాలు, పలు రియల్ ఎస్టేట్ వెంచర్లు వన భోజనాలకు, ఆటపాటలకు నెలవుగా మారుతున్నాయి.

సంస్కృతిలో భాగంగా..



కార్తిక వన భోజనాలు మన సంస్కృతిలో ఒక భాగంగా అనాదిగా వస్తున్నాయి. వన భోజనాల వలన బంధాలు, అనుబంధాలు బలపడతాయి. వన భోజనాలలో భాగంగా ఆటపాటలతో గడపడం వలన మరింత ఉత్సాహంగా ఉంటుంది.

– డి.ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్, పసలపూడి, రాయవరం మండలం

కార్తిక ప్రాధాన్యతను గౌరవించాలి



కార్తికమాసం పరమ పవిత్రమైనది. ప్రతి ఒక్కరూ దాని ప్రాధాన్యతను గుర్తించి గౌరవించాలి. కార్తిక వన సమారాధన అనేది మానవుల మధ్య వైషమ్యాలను పోగొట్టే సామాజిక ప్రక్రియ. ఆధ్యాత్మికత, మానసిక వికాసం కలగలసిన కార్తాకన వన సమారాధనను జరుపుకోవాలి.

– కొలువుల మల్లికార్జునరావు, అర్చకులు, అంగర, కపిలేశ్వరపురం మండలం.

క్లుప్తంగా

అగస్త్యేశ్వరస్వామికి పూజలు



విశేష అలంకరణలో అగస్త్యేశ్వరస్వామి

కపిలేశ్వరపురం: వల్లూరు గ్రామంలోని పార్వతీ అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు శ్రీకంఠం మల్లేశ్వరశర్మ ఆధ్వర్యంలోని పండితులు స్వామిని విశేషంగా అలంకరించారు. భక్తులు అమ్మవారికి అభిషేకం, కుంకుమ పూజలు చేశారు. గ్రామానికి చెందిన భక్తులు ఆలయాన్ని సందర్శించారు.

వెదురుపాకలో లక్షపత్రి పూజ



వెదురుపాక శివాలయంలో లక్షపత్రి పూజ చేస్తున్న గాయత్రి బ్రాహ్మణ సంఘం సభ్యులు

రాయవరం: మండలంలోని వెదురుపాకలో శనివారం లక్ష పత్రి పూజను వైభవంగా నిర్వహించారు. కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఈ గ్రామంలోని శివాలయంలో గాయత్రి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దంతుర్తి సుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యంలో లక్షపత్రి పూజ నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం నుంచి రాత్రి వరకూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కొత్తపల్లి వేంకటేశ్వర భానూజీ, శ్రీదేవి దంపతులు, వారణాసి నటరాజేశ్వర నరసింహమూర్తి, పద్మ దంపతులు పీఠలపై కూర్చుని పూజాదికాలు చేపట్టారు. పూజల్లో బ్రాహ్మణ సంఘం తరపున దంతుర్తి రామకృష్ణ, దత్తుడు, డీవీఎస్ఆర్‌కే శాస్త్రి, ఎం.శివరామం, సుబ్రహ్మణ్యం, సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



స్టెల్‌విల్‌పేటలో జరిగిన న్యాయ అవగాహన సదస్సు

రామచంద్రపురం: ప్రతి ఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలని, చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్యానెల్ న్యాయవాది దొమ్మలపాటి సత్యనారాయణ అన్నారు. జాతీయ న్యాయ సేవ దినోత్సవం పురస్కరించుకుని శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మహిళా సంఘాల గ్రూపులకు ఉచిత న్యాయ సహాయ సలహాలు, పలు చట్టాలపై అవగాహన, మహిళలకు రక్షణ చట్టాలపై సూచనలు చేశారు. అనంతరం స్టెల్‌విల్‌పేట ప్రభుత్వ వసతి గృహంలో ఇంటర్ డిగ్రీ పీజీ విద్యార్థులకు ప్రాథమిక హక్కులు, మహిళా హక్కులు, బాల్యవివాహాల రద్దు చట్టాలపై విద్యార్థులకు వివరించారు. వీఆర్వోల సంఘం నాయకులు ఎం.బాపూజీ, మందపల్లి చిట్టిబాబు, హాస్టల్ వార్డెన్ ఉషారాణి, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

నచ్చిన రైసుమిల్లులో ధాన్యం విక్రయించుకోవచ్చు

కపిలేశ్వరపురం: ఖరీఫ్ ధాన్యాన్ని రైతులు తమకు నచ్చిన రైసుమిల్లుల్లో విక్రయించుకోవచ్చని ఇన్‌చార్జి అలమూరు ఏడీఏ కేవీఎస్ రమేష్‌కుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలనుసారం రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం అమ్మదలచిన రైతులందరూ బయోమెట్రిక్ వేయాలని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాలపై రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కొనుగోలు ప్రక్రియలో భాగస్వాములయ్యే గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, పీఏసీఎస్ కార్యదర్శులు, ధాన్యం కొనుగోలు సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అవగాహన కల్పించామన్నారు. కొనుగోలులో ఎలాంటి సమస్యలు ఎదురైనా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రానికి సమాచారం ఇవ్వాలని ఏడీఏ కోరారు.

చాగంటి నియామకం అభినందనీయం



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావును అభినందిస్తున్న సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు దంపతులు

రామచంద్రపురం రూరల్: రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థులు–నైతికత విలువల సలహాదారులుగా క్యాబినెట్ ర్యాంక్ కలిగిన పదవిలో ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు నియమితులయ్యారు. దీనిపై మండలంలోని హసన్‌బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన కాకినాడ తిమ్మాపురంలోని చాగంటి ఇంటికి వెళ్లి అభినందనలు తెలిపారు.

వీరులారా మీకు అరుణారుణ వందనాలు



అమర వీరులకు నివాళి అర్పిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీకట్ల వెంకటేశ్వరరావు
- మండపేటలో అమరవీరుల సంస్మరణ సభ

మండపేట: భూమికోసం, భుక్తి కోసం, పీడిత జన విముక్తి కోసం భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరులను స్ఫూర్తిగా తీసుకుని పోరాటం సాగించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీకట్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం ఏడిద రోడ్డులోని న్యూ బస్‌స్టాండ్ ఆవరణంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. అమరులైన నాయకులకు ఘన నివాళులు అర్పించి, రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా చీకట్ల వెంకటేశ్వరరావు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు వెంటపల్లి భీమశంకరం మాట్లాడుతూ సమాజంలో దోపిడీ, పీడన, వివక్షత, అంటరానితనం వంటి సమస్యలు రూపుమాపాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు వలన పేదోడు మరింత పేదోడుగాను, ధనవంతుడు మరింత ధనవంతుడుగాను అవుతున్నారన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాల వలన స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతున్నారని, నిరుద్యోగ శాతం పెరిగిపోయిందని విమర్శించారు. పేదల పక్షాన గొంతు విప్పిన ప్రొఫెసర్ సాయిబాబాను అన్యాయంగా పదేళ్ల జైల్లో పెట్టి నిర్బంధించారని గుర్తు చేశారు. ఆదివాసీ హక్కుల కోసం, అడవి, అటవీ ఉత్పత్తుల పరిరక్షణకై ఉద్యమిస్తున్న వారిని బూటకపు ఎన్‌కౌంటర్లతో చంపుతున్నారన్నారు. ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకుడు బి. సిద్ధూ, నాయకులు చింతా రాజారెడ్డి, నల్లశ్రీను, చల్లా శ్రీను, కేసత్తిబాబు, గంధం శ్రీను, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

కాజులూరు: మండలంలోని శలపాకలో గత వారం రోజుల క్రితం దారుణ హత్యలకు గురైన బత్తుల చిన్నయ్య, బత్తుల రాజు, బత్తుల రమేష్‌ల భార్యాపిల్లలను శనివారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. మంత్రి సుభాష్ హత్యలు జరిగిన తీరును స్థానికుల నుంచి అడిగి తెలుసుకున్నారు. దారుణ హత్య ఘటన నేపథ్యంలో కుటుంబ పెద్దలను కోల్పోయి జీవనాధారం లేక అలమటిస్తున్న బాధిత కుటుంబీకులను కూటమి ప్రభుత్వం తగిన రీతిలో ఆదుకుంటుందని బత్తుల చిన్నయ్య, బత్తుల రాజుల భార్యలకు జీవనోపాధి దృష్ట్యా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. బత్తుల రమేష్ తొమ్మిది నెలల కొడుకు పేరిట స్వచ్ఛందంగా రూ.50 వేలు బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయిస్తానన్నారు. కాగా దారుణ హత్యలకు పాల్పడిన ఆరుగురు వ్యక్తులలో పొట్లకాయల నాగేశ్వరరావు, పొట్లకాయల బేబి, పొట్లకాయల సుబ్రహ్మణ్యం, పొట్లకాయల దొరబాబు, పొట్లకాయల వినోద్‌కుమార్‌లను పోలీసులు అరెస్టు చేశారన్నారు. అయితే ఆరో వ్యక్తి పొట్లకాయల సాయికిరణ్ బయట తిరుగుతున్నాడని అతడి వలన బాధిత కుటుంబీకులకు, వారికి అండగా నిలిచిన పలువురు స్థానికులకు ప్రాణహానీ ఉందని బాధితులు మంత్రి ఎదుట వాపోయారు. మంత్రి వెంటనే గొల్లపాలెం పోలీస్‌స్టేషన్ ఎస్సై ఎం.మోహన్‌కుమార్‌ని పిలిచి ఆరా తీశారు. వెంటనే ఆరో వ్యక్తిని అరెస్టు చేయాలని సూచించారు.



శలపాకలో దారుణ హత్యలకు గురైన వారి కుటుంబీకులను పరామర్శిస్తున్న మంత్రి సుభాష్

రుణ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి



రాయవరం యూబీఐలో వ్యాపారులతో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ సమావేశం

- యూనియన్ బ్యాంక్ జిల్లా జనరల్ మేనేజర్ పత్రి శ్రీనివాస్

రాయవరం: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రుణ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిల్లా జనరల్ మేనేజరు పత్రి శ్రీనివాస్ సూచించారు.ఆ బ్యాంక్ రాయవరం శాఖ చీఫ్ జనరల్ మేనేజరు వి.సత్యనారాయణమూర్తి అధ్యక్షతన చిరు వ్యాపారులకు ఎంఎస్ఎంఈపై శనివారం అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యాపారులు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీపై రుణాలను అందజేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపారులకు చేయూత ఇచ్చేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాజమహేంద్రవరం జోన్ డిప్యూటీ హెడ్ శంకరరావు మాట్లాడుతూ 90 శాతం రాయితీలతో సింగిల్ విండో విధానంలో వివిధ వ్యాపారాలకు రుణాల మంజూరును సరళతరం చేసినట్లు తెలిపారు. రీజినల్ కార్యాలయ డిప్యూటీ మేనేజరు ఆర్‌హెచ్ ప్రసన్నరాజు, కోనసీమ జిల్లా డీబీసీ విభాగం హెడ్ పి.శివరామప్రసాద్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజరు కేశవవర్మలు పవర్ పాయింట ప్రజంటేషన్ ద్వారా వివిధ పథకాలకు దరఖాస్తు చేసే విధానంపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సీతారామన్, ఇతర మంత్రులు పథకాలపై ఆన్‌లైన్‌లో నేరుగా ఖాతాదారులతో మాట్లాడుతూ వ్యాపార అవసరాలకు కేంద్రం ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామచంద్రపురం, మండపేట, అనపర్తి నియోజకవర్గాల పరిధిలో వ్యాపారులు, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

25 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు



గర్భిణిని పరీక్షిస్తున్న డాక్టర్ రత్నకుమారి

కపిలేశ్వరపురం: గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సహాయకులకు తల్లీ బిడ్డల సంరక్షణపై అవగాహన అవసరమని అంగర పీహెచ్‌సీ వైద్యాధికారి పీఎస్ఎస్‌డీ రత్నకుమారి అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో ఆదివారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో భాగంగా 25 మంది గర్భిణులను పరీక్షించారు. నలుగురుని హైరిస్క్‌గా గుర్తించి మెరుగైన పరీక్షలు చేయించాలని నిర్ణయించారు. ఉచితంగా మందులు అందజేశారు. ఇద్దరిని హైరిస్క్‌గా గుర్తించి మెరుగైన వైద్య పరీక్షలకు నివేదించారు. డాక్టర్ రత్నకుమారి మాట్లాడుతూ చలికాలం సమీపిస్తున్న నేపథ్యంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోషక విలువలున్న ఆహారంపై హెచ్ఈ బి.రామారావు అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన, ఈజెఎస్‌వై, ఆరోగ్య ఆసరా పథకాల అమలు తీరును ఎంపీహెచ్ఈఓ జిత్తుక మల్లికార్జున్ వివరించారు. శిబిరంలో స్టాఫ్ నర్సు జె.బంగారుపాప, ల్యాబ్ టెక్నీషియన్ ఆలీ, ఎంఎల్‌హెచ్‌పి, వైద్య, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు సేవలందించారు.

మండపేటలో గోపాష్టమి వ్రతం



గోపాష్టమి వ్రతం ఆచరిస్తున్న మహిళలు



పూజలకు హాజరైన మహిళలు

మండపేట: స్థానిక టిడ్కో కాలనీ రోడ్డులోని శ్రీకామకోటి త్రివేణి ఎన్‌క్లేవ్, వల్లూరి రాంబాబు లే అవుట్ ప్రాంగణంలో శనివారం గోపాష్టమి వ్రతాన్ని వేడుకగా నిర్వహించారు. శ్రీకామేశ్వరిదేవి చారిటబుల్ ట్రస్టు, విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. గోశాల నిర్వాహకుడు, పరిషత్ సభ్యుడు అయినవిల్లి రాజరాజేశ్వర రుద్రశర్మ సారథ్యంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకూ వ్రతాలు, సహస్రగళ హనుమాన్ చాలీసా పారాయణ జరిగాయి. గొల్లపుంత కాలనీ, టిడ్కో కాలనీ, పట్టణంలోని పలు ప్రాంతాల మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో పారాయణ చేశారు. అలాగే గోశాల వద్ద గల గోవులకు పూజలు నిర్వహించారు. కార్తిక మాసం విశిష్టతను, గోపూజ విశిష్టతలను పండితులు వివరించారు. ఈ సందర్భంగా రుద్రశర్మ మాట్లాడుతూ లోక కల్యాణం కోసం ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు.

డిసెంబర్ 15న వార్షికోత్సవ సదస్సు

రామచంద్రపురం: గణిత సేవా సంస్థ రామానుజన్ గణిత అకాడమీ ఏటా నిర్వహించే అకాడమీ వార్షికోత్సవ సదస్సును డిసెంబర్ 15న నిర్వహిస్తున్నట్లు అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కేవీవీ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో డాక్టర్ సంజీవరాయ శర్మ గణిత అవార్డు 2024న దేశవ్యాప్తంగా గణిత శాస్త్ర ప్రయోగశాలల్ని ఏర్పాటు చేయడంలో విశేష కృషి చేస్తున్న శ్రీధర చంద్రశేఖర శాస్త్రికి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన అనేక గణిత గ్రంథాల రచయితగా, ఆల్ ఇండియా రేడియోలోనూ దూరదర్శన్‌లోనూ ప్రోగ్రాంలు ఇచ్చారని తెలిపారు. గణిత అవధానంలో 50–60 మంది విద్యార్థులతో గణిత కృత్యాలు నిర్వహించే వారని, 2003లో చెన్నై ఆధ్వర్యంలో అసోసియేషన్ ఆఫ్ మ్యాథమెటిక్స్ టీచర్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు పొంది ఉన్నారని పేర్కొన్నారు. అనేక ఇంటర్నేషనల్ సెమినార్లలో చంద్రశేఖరశాస్త్రి గణిత కృషి చేసినట్లు తెలిపారు. ఇంతటి విశిష్ట వ్యక్తికి డాక్టర్ సంజీవరాయ శర్మ అవార్డు ఇవ్వడానికి అకాడమీ కమిటీ తీర్మానించినట్టు సత్యనారాయణ పేర్కొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయినిగా కేవీ శోభారాణి



కేవీ శోభారాణి

రామచంద్రపురం: రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో పట్టణానికి చెందిన కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కేవీ శోభారాణి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్ విలేకరులకు తెలిపారు. ఈ మేరకు శనివారం కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ శోభారాణిని అధ్యాపకులు పద్మజ, సుజాత, లక్ష్మి, సిబ్బంది ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

అధికారుల ఫోన్ నంబర్లు

రాయవరం మండలం

తహసీల్దారు	9849903905
ఎంపీడీవో	9912191666
మండల విద్యాశాఖాధికారి1	9948523380
మండల విద్యాశాఖాధికారి2	7013074928
పోలీసు స్టేషన్	08857235333
సబ్‌ఇన్‌స్పెక్టరు	9440904843
రాయవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు	8309351543, 7013003149
మాచవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు	8501002004, 8639015670
మండల వ్యవసాయాధికారి	8886613579
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో	7702072648
డ్వాక్రా ఏపీఎం	9154081283
మండల ఇంజినీరింగ్ అధికారి	9502377535
విద్యుత్‌శాఖ ఏఈ	9440812651
హౌసింగ్ ఏఈ	7093930489
మండల పశువైద్యాధికారి	8074154935
ఉద్యానవన శాఖ అధికారి	8712625211
గ్రామీణ నీటి పారుదల శాఖ ఏఈ	9100121182

అధికారుల ఫోన్ నంబర్లు

కపిలేశ్వరపురం మండలం కార్యదర్శులు

కపిలేశ్వరపురం –1	కె శివచక్రవర్తి	9948970046
కపిలేశ్వరపురం –2	కె పండు	9441818405
తాతపూడి	బ్రహ్మాజీరావు	9381725156
అంగర –1	ఆర్ఎంవీవీఎస్ ఈశ్వరరావు	9618861999
అంగర –2	మహమ్మద్ ఆలీ షేక్	9652244131
పడమర ఖండ్రిక	పి.సత్తిబాబు	9676273393
వెదురుమూడి	వై. శారద	8790515028
వల్లూరు	కె.సత్తిబాబు	9959545391
నేలటూరు	పి.మోహన్	8008707882
నిడసనమెట్ట	జి.విజయకుమార్	9550096513
వడ్లమూరు	జి.చినబాబు	9985384544
నల్లూరు	పి.రమేష్	9618988149
కాలేరు	యు.సుప్రియ	7981281398
కాలేరు	జి.దేవి ప్రసన్న	9550124927
టేకి	కె. రామకృష్ణ	9951480999
టేకి	ఎస్.శ్రీనివాసు	8978306474
కేదారిలంక	పి.మోహన్	8008707882
మాచర	జి.చినబాబు	9985384544
కోరిమిల్లి –1	ఆర్ఎస్‌వీకామేశ్వరరావు	908852108
కోరిమిల్లి –2	కె.శంకరమూర్తి	9502121667
నాగులచెరువు	కె.యశ్వంత్ కుమార్	7780276777
వాకతిప్ప	పి.వెంకటేశులు	8919435971
అద్దంకివారిలంక	పి.మోహన్	8008707882

అధికారుల ఫోన్ నంబర్లు

కపిలేశ్వరపురం మండలం

ఎ.శాంతి	మండల ప్రత్యేకాధికారి	9154409527
చిన్నారావు	తహసీల్దార్	8008803196
కేవీఎస్ రమేష్‌కుమార్	ఏఓ, వ్యవసాయ శాఖ	8331056560
డా.పీఎస్ఎస్‌డి రత్నకుమారి	వైద్యాధికారి, అంగర	9247861182
డా.కె.విజయదీపిక	వైద్యాధికారి అచ్యుతాపురం	9182650968
డా.సీహెచ్.రాకేష్ కృష్ణ చౌదరి	వైద్యాధికారి, వాకతిప్ప	9742129535
కె.తాతారావు	ఎంఈఓ, విద్యాశాఖ	9492479542
కె.శ్రీనివాసరెడ్డి	ఏఈ, హౌసింగ్	7093930492
వీరభద్రరాజు	ఆర్‌డబ్ల్యూఎస్	9440387471
ఎస్.షాలెంరాజు	ఏఈ విద్యుత్ శాఖ	9440812645
డా.సీహెచ్.ఇందుప్రియ	వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ కపిలేశ్వరపురం	9059032457
డా.వీవీరమణమూర్తి	వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, అంగర	9989789978
అధికారి గజలక్ష్మి	సీడీపీఓ మండపేట ప్రాజెక్ట్, ఐసీడీఎస్	8500758785
త్రిమూర్తులు	ఏఈ ఇరిగేషన్ ఆలమూరు సెక్షన్	9989329772
సుబ్రహ్మణ్యం	ఏఈ ఇరిగేషన్ కోటిపల్లి సెక్షన్	9908484824
అజీజ్	ఏఈ ఇరిగేషన్ రామచంద్రపురం సెక్షన్	8500786756
వి.సుజాత	ఇరిగేషన్ ద్రాక్షారామ సెక్షన్	7702322777